18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 15 సెప్టెంబర్ 2024 పేజీలు 8

# ఆదాయం పెంచుతాం.. అక్రమార్కుల పనిపడతాం...

**సీఎం చంద్రబాబు, మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన ఎక్సైజ్ శాఖ జేఏసీ నాయకులు**



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేసిన ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ ఉత్తర్వులను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా విడుదల య్యేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆశించిన లక్ష్యాల మేరకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు పున రంకితం అవుతారని రాష్ట్ర ఎక్సైజ్ విభాగం ఎగ్జిక్యూటివ్ అధికా రుల సంఘం అధ్యక్షులు బి.నరసింహులు అన్నారు. ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ అంశంలో పూర్తిస్థాయి ఉత్తర్వుల మిగతా 2లో



# తొలి తెలుగు ఆది కవయిత్రి మొల్ల

- నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి
- మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి
- తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం
- ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి
- చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి
- కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) తొలి తెలుగు కవయిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నా రు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మ లపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయ డం అభినందనయమని కొనియాడారు. తుమ్మ లపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా, 2



# మెరుగైన పరిహారం అందించేందుకు కృషి

**శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా**

లంక గ్రామాల్లోని ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు 7

# రాజీమార్గమే.. రాజమార్గం

**పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక**



వివరాలు 7లో

ముంపు బాధితులకు

# మెప్మా చేయూత

అర్బన్ కంపెనీ సహకారంతో బాధితులకు సేవలు

**మెప్మా డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్**



వివరాలు 2లో...



డీఈఓ కార్యాలయంలో..

# ప్రక్షాళన ఎప్పుడు?

- ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బంది
- బదిలీలలో ప్రమోషన్లలో కూడా అవినీతే! అని గుసగుసలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం అంటే విద్యాశాఖకు మూలస్తంభం వంటిది. అలాంటి కార్యాలయానికి సాక్షాత్తు డీఈవో ప్రత్యక్ష పర్యవేక్షణ కరువైందా? అనిపిస్తోంది. విద్యా శాఖలో ఏ పని జరగాలన్న మిగతా 6లో...

# మైనర్ బాలికపై అత్యాచారం?

**గంజాయి మత్తులో మృగంలా మారిన యువకుడు**



2




# మైనర్ బాలికపై అత్యాచారం?

### గంజాయి మత్తులో మృగంలా మారిన యువకుడు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో మైనర్ బాలికను అత్యంత పాశవికంగా, సభ్య సమాజం తలదించుకునేలాగా, బహిరంగ ప్రదేశంలో తుమ్మచెట్ల చాటున దుండగుడు అత్యాచారం చేశాడు. సేకరించిన వివరాల ప్రకారం గోపాల్ నగర్ కు చెందిన పోలిశెట్టి పవన్ కుమార్ పనీ, పాటా లేకుండా ఖాళీగా ఉంటూ జులాయిలా తిరుగుతూ గంజాయి కి బానిస అయ్యాడు. గంజాయి మత్తులో మృగంలా మారాడు. గుమస్తాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక రుస్తుంబాద పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. పేద కుటుంబంలో జన్మించిన మైనర్ బాలిక తాను పేదరికాన్ని జయించి, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని పట్టుదలతో చదువుకుంటోంది. తాను జీవితంలో ఉన్నతంగా స్థిరపడటానికి చదువు ఒకటే మార్గమని ప్రతిరోజు క్రమం తప్పక పాఠశాలకు వెళ్లి బుద్ధిగా విద్యను అభ్యసిస్తోంది. మైనర్ బాలిక తండ్రి మరణించడం, తల్లి( పుట్టు గుడ్డి) దివ్యాంగురాలు అవడం వల్ల తల్లి కి వచ్చిన పెన్షన్ పైనే కుటుంబం మొత్తము పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నారు. మైనర్ బాలిక ఒకవైపు కష్టపడి పని చేసుకుంటూనే ఇష్టంగా చదువు కొనసాగిస్తోంది. మైనర్ బాలిక కుటుంబ నేపథ్యం పేదరికం కావడంతో, అదును చూసి పోలిశెట్టి పవన్ కుమార్ కాపుకాసి మైనర్ బాలికకు తెలియకుండా వెంటపడడం జరుగుతోంది. జులాయి గా, పోకిరిలా గంజాయి మత్తులో తిరిగే ఇతగాడు కొంతకాలంగా మైనర్ బాలిక ఎప్పుడు ఒంటరిగా కనిపిస్తుందా? అని వేచి చూస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి మైనర్ బాలిక ఒంటరిగా వస్తోంది. ఈ నేపథ్యంలో మైనర్ బాలికను ఒంటరిగా రావడం గమనించిన పవన్ కుమార్, గంజాయి మత్తులో ఆ బాలికను బలవంతంగా ద్విచక్ర వాహనం పై,లాక్కుని వెళ్ళి హౌసింగ్ బోర్డ్ పొలిమేరల్లో తుమ్మ చెట్ల చాటున అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి మృగంలా మారిపోయాడు. ఏమి చేయలేని దుస్థితిలో ఉన్న మైనర్ బాలిక ఏడుస్తూ కుటుంబ సభ్యులను సంప్రదించి జరిగిన సంఘటన ఇంట్లో వాళ్లకు వివరించింది. వెంటనే తనకు జరిగిన అన్యాయం ఇంకెవరికి జరగకూడదని ధైర్యం చేసి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన చిలకలపూడి ఎస్సై సుబ్రహ్మణ్యం బాధితురాలిని జిల్లా సర్వజన ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. నిందితుడు పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు. నగరంలో విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి, మత్తు పదార్థాల వల్ల భద్రమైన యువత భవిత నాశనం అయిపోతోందని నగర ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పాశ వికంగా, గంజాయి మత్తులో కొంతమంది యువత పెడద్రోవ పట్టడం వల్ల ఇలాంటి పాశవిక సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు అప్రమత్తమై నగరంలో గంజాయి, మత్తు పదార్థాల నిరోధానికి పూర్తిగా కళ్లెం వేయాలని, గంజాయికి బానిసైనా యువతకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలకు బానిసైన యువతను సక్రమ మార్గంలో నడిచే లాగా చూడాలని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారికి వెంటనే కఠిన శిక్షలు పడేలాగా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. మరి ఆ దిశగా పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకొని నగరంలో జరుగుతున్న దొంగతనాలను, ఇలాంటి అత్యాచారాలను అరికట్టడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

# ఆదాయం పెంచుతాం.. అక్రమార్కుల పనిపడతాం.



(మొదటిపేజీ తరువాయి)

విడుదలను పురస్కరించుకొని గురునానక్ నగర్ కాలనీలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఆవరణలో శనివారం ఉద్యోగులు, అధికారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎటువంటి అధికారాలు లేకుండా ఏర్పాటుచేసిన 'సెబ్' విభాగం వల్ల ఉద్యోగులకు జరిగిన నష్టం కంటే రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి, ఆదాయానికి ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. ఈ వ్యవస్థ వల్ల రాష్ట్రంలో గంజాయి అమ్మకాలలో పెరుగుదల, ఇసుక అక్రమ రవాణా పెరిగాయని గుర్తు చేశారు. 2019 కి ముందు ఉన్న ఎక్సైజ్ శాఖ సంపూర్ణ స్థాయిలో విధులు నిర్వహించిన సమయంలో రాష్ట్రంలో అక్రమ మద్యం నిల్వలు, గంజాయి అమ్మకాలను గణనీయ స్థాయిలో తగ్గించగలిగామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా తమ శాఖ పనితీరు ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు మేరకు ఉంటుందన్నారు. ఏదైనా వ్యవస్థలో మార్పులు చేయాలంటే సంబంధిత శాఖలోని ఉన్నత స్థాయి ఉద్యోగులతో సంప్రదింపులు జరపటం, అనుభవజ్ఞులైన అధికారులతో కమిటీ వేసి సాధ్యాసాధ్యాలు, రాష్ట్ర ప్రజానీకానికి ఈ మార్పుల వల్ల కలిగే లాభనష్టాలను అంచనా వేయడం ద్వారా నష్ట నివారణకు తీసుకోవలసిన చర్యలను కూడా కమిటీ సూచించిన మేరకు పాటించి చేయాల్సిన మార్పులను కొంతమంది స్వార్థం కోసం ఎక్సైజ్ శాఖను సమూలంగా నిర్మూలించేలా తయారుచేసిన ఈ 'సెబ్' మహమ్మారిని అంతమొందించేందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లకు ఎక్సైజ్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. విశాఖ జిల్లా అధ్యక్షులు కామేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోల్చాల్సిన సందర్భంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎంతో సమర్థవంతంగా పని చేసిన చరిత్ర ఉందన్నారు. ఎంతో ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటుచేసిన ఇటువంటి శాఖను నామరూపాలు లేకుండా చేసేందుకు గత ప్రభుత్వం ఎంతో సమర్థవంతమైన సేవలను అందించిన ఉద్యోగులను కొన్ని స్వార్థపూరిత లక్ష్యాలతో కేవలం జీతం తీసుకునేందుకు మాత్రమే పరిమితం చేసిందన్నారు.

నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఏకీకరణ చేయటం వలన రాష్ట్రానికి ఆదాయం పెంపుతో పాటు ప్రజల ఆరోగ్య సంరక్షణ మెరుగుపడుతుందన్నారు. ఎటువంటి పన్నులు చెల్లించకుండా అక్రమ మార్గంలో రాష్ట్రంలో ప్రవేశించే మద్య నియంత్రణ, విపరీతంగా పెరిగిపోయిన గంజాయి అమ్మకాలను నిర్మూలించటమే లక్ష్యంగా తమ శాఖ సంపూర్ణ స్థాయిలో ప్రభుత్వానికి సహకరిస్తుందని వివరించారు. సమావేశంలో ఏపీఈఓఏ జోనల్ కార్యదర్శి వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ, విజయవాడ విభాగం నాయకులు ఆర్.వి. రామశివ, జి.ఎస్.కె. ధనరాజ్, ఎస్. శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ సంఘం అధ్యక్షులు వి. శ్రీరామ్ తదితరులతోపాటు వివిధ స్థాయిల అధికారులు ఎక్సైజ్ శాఖ పునరేకికరణ పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# తొలి తెలుగు ఆది కవయిత్రి మొల్ల





(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవయిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని, అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటికీ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణం ఒక్కటే అని అన్నారు. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహా కవయిత్రి మొల్ల మన తెలుగు రచయిత కావడం మన అదృష్టమన్నారు. మైసూర్ మహరాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల నుండి కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలకు సన్నిహిత సంభందాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలుగు కవయిత్రి మొల్ల ఒక ధీరవనిత అని కొనియాడారు. నాటి కాలంలో రాజాస్థానాల అండ లేకుండ ఒక కావ్యం రాయలేరని, కాని మొల్ల ఏ రాజాస్థానం అండ లేకుండ అచ్చతెలుగులో రామాయణం రచించి ఆ శ్రీ రాముడికే అంకితమిచ్చారన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలం నుండి రెండు రాష్ట్రాల మధ్య మంచి మైత్రీ కొనసాగుతుందన్నారు. మైసూర్ ఆస్థానంలో ఎందరో తెలుగు వారు వివిధ పదవులు అలంకరించారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తెలుగు సంతతి వాడని ఆయన గురించి తెలియని భారతీయుడు ఉండడన్నారు. తెలుగు రాష్ట్రంలో కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి ఐలాపురం వెంకయ్య విశేష కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీలు దువ్వారపు రామారావు, కె.ఎస్. లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దే రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావ్, కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం నిర్వాకులు మంత్రి కొల్లు రవీంద్ర, అతిథులను ఘనంగా సత్కరించారు.

# ముంపు బాధితులకు మెప్మా చేయూత

### అర్బన్ కంపెనీ సహకారం తో బాధితులకు సేవలు

### మెప్మా డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గురై నష్టపోయిన బాధితులకు మెప్మా అర్బన్ కంపినీ సంయుక్తంగా పలు సేవలు అందిస్తున్నట్లు మెప్మా డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముంపు బాధితులకు అందించే సేవలపై నగరపాలక సంస్థ కార్యాలయం లో డైరెక్టర్ తేజ్ భరత్ శనివారం మెప్మా ఆర్పీలు యుడిసి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు ప్రాంతాల ప్రజలకు సేవలందించేందుకు సింగ్ నగర్, వాంబే కాలనీ, భవానీపురం, పాయకాపురం, కండ్రిక రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసంధానంతో అర్బన్ కంపెనీ యాప్ ద్వారా వివిధ సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మెప్మా ఆర్పీలు, సిబ్బంది వారి పరిధిలోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఫోన్లలో యాప్ ను ఇన్‌స్టాల్ చేసి అవసరమైన సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేస్తున్నామన్నారు.

ఈ రిక్వెస్ట్‌ల ఆధారంగా టెక్నీయిషన్లు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, టీవీ టెక్నీషియన్ సేవలం అందిస్తున్నటు తెలిపారు. దాదా పు 200 మంది టెక్నీషియన్లు ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అవసరం మేరకు బయట ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను రప్పించి సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు చెక్కవస్తువులు పెయింటింగ్ పనులకు సంబంధించి యాప్ లో సూచించిన రేట్లకే సేవలందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ముంపు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తేజ్ భరత్ కోరారు.

# వరద బాధితులకు దుప్పట్లు కండువాలు అందించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని జయంతిపురం ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మెడికల్ అసోసియేషన్ సాయి మెడికల్స్ కోటి దుప్పట్లు కండువలు పంపిణీ చేసారు. మెడికల్ అసోసియేషన్స్ సహకారంతో 200 దుప్పట్లు 200 కండువలు అకస్మాత్తుగా వచ్చిన వరదలు అల్లకల్లోలం సృష్టించిన పట్టణం చుట్టుపక్కల ప్రాంతంలోని గత పది రోజులుగా వరద నీటిలో ఇబ్బంది పడుతున్న కాలనీలు, కొన్నిచోట్ల రోడ్లు ధ్వంసం అయి మరి కొన్ని చోట్ల జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. అక్కడ నివాసితులను కలిసి, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సమస్య ఎక్కువగా ఎదుర్కొంటున్నట్లు చాలా మంది బాధితులు ఆయనకు విన్నవించారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమవంతు సాయం చేస్తున్నా ప్రకృతి విలయానికి ప్రజలకు జరిగిన నష్టం ఎవరూ తీర్చలేనిదని అన్నారు. జగ్గయ్యపేట మెడికల్ అసోసియేషన్ శ్రీ సాయి మెడికల్ కోటి మానవతా దృక్పథంతో సమాజ సేవ కోసం ముందుకు అడుగు వేస్తున్నాడని శ్రీరాం తాతయ్య అన్నారు. అనంతరం కోటి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి మా వంతు సాయం చేస్తామని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాతయ్యతో పాటు మేము అండగా ఉంటామని మా వంతు సాయం చేయటానికి మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు. వరదలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు తమ వంతు దాతృత్వాన్ని మెడికల్ అసోసియేషన్స్ సహకారంతో ఉత్సాహంగా ముందుకెళ్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తాళ్లూరి జై దుర్గ, కట్టా నరసయ్య,బండ్ల జాన్ ప్రకాష్, తిరుమలగిరినాగార్జున్, శ్రీనివాసు వెంకటేశ్వర్లు, పాల్గొని వరద బాధితులకు సేవలు అందించి తమ ఉదారతను చాటుకున్నారు. స్వయంగా చూసిన తమకు ఎంతో బాధ కలిగిందని, కష్టాలలో ఉన్న సాటి మనుషులకు సేవ చేయడం గర్వంగా అనిపించిందని ఆయన ఆనందం వ్యక్తం చేసారు.

# ఆర్టీసీ డిపోని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట ఆర్టిసి డిపో పరిసరాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం ఉదయం సందర్శించారు. డిపోలో పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.మరుగుదొడ్లు,ప్లాట్ ఫామ్, ఆర్టీసీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ గార్డెన్స్ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఎంటీఎస్ అమలు చేయాలి



**విజయవాడ మేజర్ న్యూస్:** పాఠశాల విద్య సమగ్రశిక్ష విభాగంలో ఆర్ట్,వర్క్, వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వృత్తి విద్యా ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం.టి.ఎస్) అమలు చేయాలని ఏపి జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఏపి వర్క్, వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సైకం శివకుమారి రెడ్డి, శంకర్ నీలు భాగవతుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలోని రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సమావేశం భవనంలో జరిగిన యూనిటీ అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర స్థాయి సదస్సులో బొప్పరాజు పాల్గొని సదస్సును ఉద్దేశించి మాట్లాడారు పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉన్నతాధికారుల సిఫారసుల మేరకు జి.ఒ నెంబరు 73 ప్రకారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఇ.ఎస్.ఐ, ఇ.పి.ఎఫ్ లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా పాఠశాలలో ఆర్ట్, వర్క్ లో విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేందుకు వృత్తి విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాల పని వేళల్లో పనిచేస్తున్నా పార్టటైం పేరుతో నష్టపోవడం జరుగుతోందని వృత్తి విద్యా ఉపాధ్యాయులుగా డిజిగ్నేషన్ మార్చి, ఎస్.సి.ఇ.ఆర్.టి ద్వారా వృత్తి విద్యకు ప్రత్యేక సిలబస్ ను రూపొందించి తరగతిలో అమలు చేయాలని కోరారు. తద్వారా విద్యార్థులలో కళా నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘాలతో గత ప్రభుత్వ కాలంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో జరిపిన చర్చలు మినిట్స్ లోని అంశాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సమగ్ర పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టాలని యూనిటీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి రెడ్డి, శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు.

**సంఘం బలోపేతానికి కృషి చేయాలి**

యూనిటీ అసోషియేషన్ మండల,డివిజన్,స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి అసోషియేషన్ బలోపేతానికి రాష్ట్ర, జిల్లా నాయకత్వాలు కృషి చేయాలని ఏపి జెఏసి అమరావతి చైర్మన్ వెంకటేశ్వర్లు సూచించారు. సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ఉద్యోగ హోదాలలో విధులు నిర్వహిస్తున్న సంఘాలను ఏకం చేసుకొని సమస్యల సాధనకు కృషిచేయాలన్నారు. ఐక్యతతోనే సంఘం అభివృద్ధి చెందుతుందని ఏపిజెఎసి 93 రోజుల ఉద్యమంలో జి.ఒ. నెంబరు.73 సాధించుకోవడంలో పార్టటైం ఇన్స్ట్రక్టర్ల ఉద్యమ ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజారావు,రాష్ట్ర కన్వీనర్లు యం.వి.రమణ,జి.కామేశ్వరరావు, క్రమశిక్షణ కమిటి ఆర్గనైజర్ శ్యాం సుందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.



## మున్నేరులో కొట్టుకుపోయిన మాడుగుల చంటి మృతదేహం లభ్యం

**నందిగామ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్:** గత ఐదు రోజుల క్రితం నంది గామ పెద్ద మునేరులో కొట్టుకుపోయిన మాడుగుల చంటి అనే యువకుని మృతదేహం కొటికలపూడి వాగు వద్ద లభ్యమైంది.నందిగామ ఎమ్మార్వో సురేష్ బాబు పట్టణ సిఐ వై వి యల్ నాయుడు చొరవతో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసి మృతదేహం కోసం వెతుకులాడగ ఈ రోజున కొటికలపూడి వాగు వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. పలువురు చంటి మృతదేహానికి నివాళులర్పించారు.

## సుజనా చౌదరి ఔదార్యం

**కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం**



**విజయవాడ పశ్చిమ,మేజర్ న్యూస్ :** పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాలతో 42వ డివిజన్ పరిధిలో శుక్రవారం అనారోగ్యంతో మరణించిన యలకల శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నిరుపేద అయినటువంటి యలకల శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని మాజీ కార్పొరేటర్ యేదు పాటి రామయ్య సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీయే కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు మరమ్మతులకు ప్రమాద స్థాయిలో గ్రావెల్ తోలకాలు

**గ్రామంలో అతివేగంగా డ్రైవర్లు నిర్లక్ష్య డ్రైవింగ్**

**భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** వరదల కారణంగా కొట్టుకుపోయిన రహదారులకు మరమ్మత్తులకై గ్రావెల్ ట్రిప్పర్ల ద్వారా తోలకాలు నిర్వహించడం జరుగుతుంది.దీనికై ప్రమాద స్థాయిలో ట్రిప్పర్ నిర్వాహకులు పెద్ద పెద్ద బండ రాళ్ల లోడ్ తో రోడ్డుపై వెళ్ళుతుంటే ఆ బండ రాళ్లు రోడ్డుపై పడుతున్నాయని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాజాగా మండల కేంద్రంలో డౌన్ సెంటర్ వద్ద ట్రిప్పర్లో నుంచి పెద్ద రాళ్లు రోడ్డు మీద పడి ప్రమాదం తప్పి పోతుందని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పినదని, అదే ఎవరైనా ఉంటే చాలా పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజల వారిని కోరుకుంటున్నారు.




## వరద బాధితుల సహాయార్థం విద్యాసంస్థల విరాళాలు

**చల్లపల్లి, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్ :** వరద బాధితుల సహాయార్థం పలు విద్యాసంస్థలు విరాళాలను అందించాయి. చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు రూ.1,96,840 సహాయం అందించాయి. ప్రవేటు విద్యాసంస్థల్లో సెయింట్ మదర్ థెరిస్సా పబ్లిక్ స్కూల్ రూ. లక్షా ఐదువేలు, నాగార్జున పబ్లిక్ స్కూల్ రూ.95వేలు, చల్లపల్లి పబ్లిక్ స్కూల్ రూ.51వేలు, విద్యోదయ పబ్లిక్స్కూల్ రూ.20వేలు, విజయశ్రీ సన్ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ రూ.ఐదు వేలు, ఎన్టీఆర్ హైస్కూల్ రూ.15950, విజయ జూనియర్ కాలేజీ రూ.25వేలు, విజయక్రాంతి జూనియర్ కాలేజీ రూ.21310లు సహాయంగా అందచేశారు. ప్రవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు సమకూర్చిన ఈ సహాయాన్ని ఆయా విద్యాసంస్థల కరస్పాండెంట్లు డి.మురళీకృష్ణ, ఆంద్రూ గోమ్స్, బిఎస్. ప్రతాప్సింగ్, రాజ్యలక్ష్మి, రామకృష్ణ, జి.మదుసూధనరావు, షేక్ అబ్దుల్ రహీంలు ఎమ్మీవో కార్యాలయంలో ఎమ్మీవోలు జివిన్బి. గోపాల్, పి.వెంకటేశ్వరరావులకు అందచేశారు. విజయా అకాడమీ ఇచ్చిన రూ.ఐదు లక్షలతో కలిసి మొత్తం సహాయం రూ.10లక్షల 35వేల 100.

## పునర్వ్యవస్థీకరణకు హర్షం




**మొవ్వ (సెప్టెంబర్ 14) మేజర్ న్యూస్ :** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఎక్సైజ్ శాఖలను సిబ్బంది అభ్యర్థన మేరకు రెండు శాఖలను విలీనం చేసి మాతృ శాఖ అయినా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖగా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ మొవ్వ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వి. శివరామరాజు, ఎస్సై పి. హేమ సుస్మిత పలువురు సిబ్బంది ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, మొక్కలు నాటిన జనసేన నేత బండి రామకృష్ణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వలంద పాలెంలోని ప్రాథమిక పాఠశాలలో జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ ఊచ చంటి ఏర్పాటుచేసిన పుస్తకాల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న చేయూతను ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని అందుపుచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమని ప్రాథమిక స్థాయి నుండి చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవభావంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి స్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డంరాజు, మోకా రవి,కూనపురెడ్డిప్రసాద్, పొన్నూరు శేఖర్, కందుల ఫణి, కొండిశెట్టిహర్ష, సాయి ఏమ్.జయ, ఉపాధ్యాయులు ఎస్.కె సల్మా సుల్తానా, తాండవ కృష్ణ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి నివాళులు




**నందిగామ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** నందిగామ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ(యం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళులు అర్పించారు.సీతారాం ఏచూరి చిత్రపటానికి చిరుమముల్లా చైతన్య కుమార్ (చిన్ని ) పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కే.గోపాల్, వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరుమామిళ్ల చైతన్య కుమార్ (చిన్ని) మన్నెం దాసు మాట్లాడుతూ జెఎన్యూలో అడ్మిషన్ పొందిన తరువాత ఆయనకున్న గొప్ప మేధోశక్తి, పరిణామాల్ని చక్కగా విశ్లేషించగలిగే సామర్థ్యం మొత్తం విద్యార్థుల్ని ఆకర్శించి ఆయనను మూడు సార్లు జెఎన్యు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వామపక్ష రాజకీయాల ప్రభావంతో పనిచేస్తున్నందున ఎమర్జెన్సీలో ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత దేశంలోని ప్రజాస్వామ్య శక్తుల్ని, లౌకిక శక్తుల్ని ఐక్యం చేయడం కొరకు ఆయన అహర్నిశలు కృషి చేశారు. ఆ క్రమంలోనే పార్టీలో పొలిట్బ్యూరో సభ్యుడిగా, అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికై ఉద్యమ సారధిగా పనిచేస్తూ ఉన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఆయన చేసిన ఉపన్యాసాలు దేశాభివృద్ధికై అందులో తపన, ప్రజలందరి ఐక్యతకోసం ఆయన కృషి చిరస్థాయిగా ఉంటాయి.గత 40 సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి ఇటీవల వరకు ప్రతి సంవత్సరం ముఖ్యమైన సెమినార్లు, మహాసభలు, ఎన్నికలు బహిరంగ సభల్లో పాల్గొనడానికి తరచూ ఆంధ్రప్రదేశ్ వచ్చేవారు. 2024 మేలో జరిగిన ఎన్నికల్లో 3రోజులపాటు విజయవాడతో సహా పలు జిల్లాల్లో సభల్లో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మొన్నెం శ్రీరామ్మూర్తి, చెరుకుమల్లి పిచ్చయ్య, చిరుమామిళ్ల హరి, మహంకాళి రామారావు రాంబాబు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# మరమ్మత్తులు చేశారు గానీ... ఇబ్బందులు తప్పట్లేదు....

**వత్సవాయి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతికి మున్నేరు బ్రిడ్జి రెండు చోట్ల భారీ గండి పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం విధితమే. మండలంలో లింగాల గ్రామంలో బ్రిడ్జిపై భారీ గండ్లు పూడ్చేందుకు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సొరవ తీసుకుని రామ్ కో సిమెంట్స్ ప్రతినిధులను కలిసి మున్నేరు బ్రిడ్జి విషయం తెలపగా వారు స్పందించి రామ్ కో సిమెంట్స్ సౌజన్యంతో వారం రోజులు కష్టపడి రోడ్డు మరమ్మత్తులు చేసి భారీ గండ్లు పూడ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. ప్రజలు, వాహనదారులు స్థానిక ప్రజా ప్రతినిధి శ్రీరాం రాజగోపాల్, రామ్ కో సిమెంట్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు వాహనదారులకు ఆ ఆనందం ఒక్కరోజు కూడా లేకుండానే మరమ్మత్తులు చేశారు గాని ఇబ్బందులు తప్పట్లేదు అనే విధంగా మునేరు బ్రిడ్జిపై ఉన్నది. అధికారులు విధుల విఫలంతో తూతూ మంత్రంగానే బ్రిడ్జి పై పనులు జరిగాయి అనే వార్త ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. భారీ వాహనాలకు ఆ మున్నేరు బ్రిడ్జిపై అనుమతులు ఇవ్వడంతో గండ్లు పూడ్చిన దగ్గర వాహనాలు దిగబడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు,వాహన చోదకులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా



స్థానిక ప్రజా ప్రతినిధి, అధికారులతో కలిసి గండ్లు పూడ్చిన ప్రదేశాన్ని పరిశీలించి రహదారి మరల మరమ్మత్తులు చేపట్టి బ్రిడ్జిపై భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకుండా పోలీస్ పికెట్ నిర్వహించడం మంచిదని ప్రజలు,వాహన చోదకులు ఆకాంక్షిస్తున్నారు.



## వరద బాధితులకు రూ. ఐదు లక్షల సాయమందించిన
# విజయా అకాడమీ

**చల్లపల్లి, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్ :** విద్యాసంస్థల్లో అగ్రగామిగా విజయా అకాడమీ వరద బాధితుల కోసం ఐదు లక్షల రూపాయలు సహాయం అందించటం సంతోషకరమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక విజయా అకాడమీలో జరిగిన కార్యక్రమంలో విజయా విద్యార్థులు సమీకరించిన ఐదు లక్షల రూపాయల సహాయాన్ని ఎమ్మెల్యే, ఎమ్మీవోలకు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారికి చిట్టిచేతులు తోడ్పాటునివ్వాలనే ధృకృధంతో చేసిన సేవా కార్యక్రమం స్ఫూర్తిదాయకమనీ, చిన్నపిల్లలకు చిన్ననాటినుంచే సేవాధృకృధం అలవడుతుందని అభిప్రాయపడ్డారు. విజయా ఉపాధ్యాయులు ఒకరోజు వేతనంతో (లక్ష రూపాయల వ్యయంతో) వరద బాధితులకు సరుకులు పంపిణీచేయటం పట్ల అభినందనలు తెలిపారు. విపత్తుల సమయాల్లో విద్యాసంస్థల సహకారం అభినందనీయమన్నారు. వరద బాధితులకు పలు సంస్థలు నిత్యావసర సరుకులు సహాయంగా అందిస్తున్నాయనీ, వరదనీటిలో నిత్యావసర సామాగ్రి కొట్టుకుపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారని తెలిపారు. విద్యాసంస్థల సహకారంతో బాధితులకు వస్తు సామాగ్రిని అందించాలనే విద్యా కుటుంబం ఆలోచన అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, కొండపల్లి రామకృష్ణ, ఎన్.కోటేశ్వరి, డి.జవహర్ తదితరులు పాల్గొ న్నారు. అత్యధికంగా సహాయం వసూలుచేసిన చిన్నారులు గుమ్మడి జోవిత(5311), తుమ్మల గౌతమ్ (5180)లను బుద్ధప్రసాద్ అభినందించారు.

## సామజిక దృక్పధాన్ని చాటుకున్న హోంగార్డ్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం స్పెషల్ బ్రాంచ్కి చెందిన హోంగార్డ్ జే. జనార్ధన్ డ్యూటీకి వచ్చే సమయంలో రోడ్డుపై మొబైల్ కనిపించడంతో దాన్ని తీసుకుని చుట్టుపొక్కల గమనించగా ఎవరైనా వస్తారేమో అని గమనించగా గంట తరువాత ఒక మహిళ దొరికిన ఫోన్ కి ఫోన్ చేసి పోయినా మొబైల్ తనదేనని చెప్పగా హోంగార్డ్ జనార్ధన్ సి.పి కార్యాలయం లోని ఎస్.బిలో విధులు నిర్వహిస్తున్నట్లు, అక్కడకు రావాలని చెప్పగా సదరు మహిళ వచ్చి తాను ప్రవైట్ హాస్పిటల్లో డాక్టర్ గా పనిచేస్తున్నట్లు, పేరు లక్ష్మి అని తెలుపగా, సదరు విషయం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. పవన్ కిషోర్ సమక్షంలో మొబైల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి జనార్ధన్కి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఎన్.టి.ఆర్. కమిషనరేట్ లో ఉన్న పోలీస్ సిబ్బందిలో ఇంతటి సేవా భావాన్ని నింపిన కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుకి మన స్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హోంగార్ జనార్ధన్ బాబుకి నగర కమిషనర్ అభినందనలు తెలిపారు.

# శ్రీ చైతన్యతో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో 75వ జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, హిందీ భాష గొప్పతనం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక రాష్ట్రాలలో ప్రజలందరూ మాట్లాడే భాష హిందీ. కావున పిల్లలందరు పాఠశాల దశ నుండి హిందీ భాష మీద పట్టు సాదిస్తే దేశంలో ఎక్కడైనా మనుగడ కొనసాగించవచ్చని తెలియజేశారు. హిందీ అధికారిక భాషగా స్వీకరించమని బీహార్ రాజేంద్ర సింహ్ నిరాటంకంగా కృషి చేశారు. వారితోపాటు హజారీ ప్రసాద్, ద్వివేది, మైథిలి శరణ్ గుప్త మొదలైనవారు ర్యాలీలు నిర్వహించి 1949 సెప్టెంబరు 14 బీహార్ రాజేంద్ర సింహ్ 50వ పుట్టిన రోజును అధికార భాష దినోత్సవంగా జరుపుకోవాలని, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 343 ప్రకారం దేవ నాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించి, సుమారు 250 మిలియన్ల పైగా ప్రజలు మొదటి భాషగా మాట్లాడుతున్నారన్నారు.

హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నృత్యాలు, నాటకాలు, పలు వేషధారణ ధరించి ప్రదర్శనలు చేస్తూ, వారిలోని కళా నైపుణ్యాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. మురళి కృష్ణ, ఆర్ఐజె.రాజేష్ బాబు, అకడమిక్ గ్రీన్ కె.రాము, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హిందీ లో ప్రావీన్యం ఉంటే ఎక్కడైనా నెగ్గుకు రాగలం





ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట్



**నందిగామ, మేజర్ న్యూస్ :** చందర్లపాడు మండలం చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట్ మాట్లాడుతూ హిందీ లో ప్రావీన్యం ఉంటే దేశం మొత్తం ఎక్కడైనా నెగ్గుకు రాగలం అని చెప్పారు. ఇందులోభాగంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.. విద్యార్థులకు చిత్రలేఖనము, హిందీ క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

హిందీ ఉపాధ్యాయులు బాలా జీని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్, బాలాజీ, జానీమియా, జగదీష్, హేమ తదితరులు పాల్గొన్నారు.



## ఏకత్వ పాఠశాలలో..
# ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**నందిగామ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** హిందీ అనేది చరిత్ర, సంస్కృతిలో గొప్ప భాష అని, చాలా మంది ప్రజలు దీనిని మాట్లాడుతుండగా అది మన దైనందిన జీవితంలో నెమ్మదిగా, తక్కువగా ఉపయోగించబడుతోందని అందుకే మేము హిందీ దివస్‌ని జరుపుకుంటామని ప్రధానోపాధ్యాయులు అడపా సూర్యవతి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాలలో శనివారం నాడు ఎంతో ఘనంగా హిందీ దివస్ వేడుకలను జరుపుకున్నట్లు సూర్యవతి తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో కవితల పోటీలు, బహిరంగ ప్రసంగ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ మనోజ్ అమరినేని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే మూడవ భాషగా, హిందీని దాదాపు 40 దేశాలలో 602 మిలియన్ల మంది వ్యక్తులు వారి మాతృభాషగా, లేదా రెండవ భాషగా ఉపయోగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య, ఉంది అధ్యాపకులు లావణ్య, ఉపాధ్యాయులు రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

## గంట వ్యవధిలో దొంగిలించిన సొత్తుతో సహా ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బంది



### క్యాష్ రివార్డుతో సత్కరించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 12న అర్ధ రాత్రి సమయంలో మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనిలోని ఒక ఇంటిలోని వారు తలుపులు వేయకుండా నిద్రపోవడాన్ని గమనించిన దొంగ ఇంటిలో ఉన్నటువంటి వెండి ఆభరణాలు, నగదు దొంగిలించి పారిపోతున్నటువంటి విశాఖపట్నం కు చెందిన పోగతోటి గంగాధర్ రావు వయసు 32 సంవత్సరాలు అనే నిందితుడిని గంటలోపు చాకచక్యంగా సీసీ కెమెరాలు వంటి సాంకేతిక వినియోగించి దొంగిలించినటువంటి దొంగ సొత్తుతో సహా నిందితుడిని పట్టుకుని మాచవరం పోలీస్ స్టేషన్ కు అప్పగించటమైనది. ఈ సందర్భంగా గంటలోపు దొంగిలించిన సొత్తుతో సహా చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్–781 జి. రాజేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ –784 టి.వి.వి. ఎన్ మల్లికార్జున్ రావులను శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించారు.



## భయభక్తులతో చవితి వేడుకలు జరుపుకోవాలి
### కార్పొరేటర్ అడపా శేషు

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** భయభక్తులతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కార్పొరేటర్ అడపా శేషు అన్నారు. కృష్ణలంక ద్వారకా నగర్ మూడో లైన్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ మాజీ డీజీఎం కే.రంగరాజన్, కార్పొరేటర్ అడపా శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అడపా శేషు మాట్లాడుతూ ప్రజలంతా కలిసి జరుపుకునే గొప్ప పండుగలలో వినాయక చవితి అతి శ్రేష్టమైనదన్నారు. స్థానిక యువత కలిసి కట్టుగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడతో పాటు భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సామ్‌సంగ్ టీవీ ప్లస్ ఛానల్ సేవల విస్తరణ




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో సామ్‌సంగ్ బ్రాండ్ ఉచిత యాడ్ సపోర్టెడ్ స్ట్రీమింగ్ టీవీ (ఫాస్ట్) సర్వీస్ అయిన సామ్‌సంగ్ టీవీ ప్లస్ తన పోర్ట్‌ఫోలియోలో నాలుగు కొత్త ఛానెల్‌లను ప్రారంభించడానికి ఇండియా టీవీ గ్రూప్‌తో జతకట్టింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఇండియా టీవీ గ్రూప్ కనెక్టెడ్ టీవీ (సీటీవీ) ప్రత్యేక ఛానెల్‌లు ఇండియా టీవీ, ఇండియా టీవీ స్పీడ్ న్యూస్, ఇండియా టీవీ ఆప్ కి అదాలత్, ఇండియా టీవీ యోగా ఇప్పుడు సామ్‌సంగ్ టీవీ ప్లస్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉన్నాయి. వీక్షకులు ఇప్పుడు వార్తలు, కరెంట్ అఫైర్స్, ఫిట్‌నెస్, వినోదం నుండి విస్తృతమైన అధిక నాణ్యత కంటెంట్ ఆఫర్‌లకు సులభంగా వీక్షించి ఆస్వాదించవచ్చు. సామ్‌సంగ్ టీవీ ప్లస్ వీక్షకులకు 100 కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్‌లు, వేలకొద్దీ చలనచిత్రాలు, షోలకు లైవ్, ఆన్ డిమాండ్ రెండింటికీ యాక్సెస్ కల్పిస్తోంది.

## మున్నేరు డ్యాం కాల్వకట్ట పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**వత్సవాయి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసి వర్షాలకు మున్నేరు వరద కు మున్నేరు కాల్వ విపరీతమైన గండ్లు పడ్డ సంగతి పాఠకులకు విధితమే సదరు గండ్లు యుద్ధ ప్రాతిపదికన పూడ్చే సంకల్పంతో శాసన సభ్యులు గుత్తేదారులకి పనులు ఒప్పచెప్పటం జరిగింది. పనులు పరిశీలించుటకు రైతులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అధికారులతో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మున్నేరు ఢ్యాం కాల్వకట్ట పనులు పరిశీలించారు. వరదల వలన కాల్వలో పూడిక భాగా పేరుకుపోయింది. ఏటి లాకులకు పెద్ద పెద్ద చెట్లు పొదలు, చెత్త అడ్డు పడి పనులు చేయుటకు ఆటకంగా ఏర్పడిందని తాతయ్య అన్నారు. లాకులకు పట్టిన వ్యర్ధాలను తగిన యంత్రాలాతో తొలగించి కాల్వలో పేరుకు పోయిన పూడికని త్వరగా తీపించి రెండు రోజుల్లో కాల్వకి నీరు వదిలి రైతులకి సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్రకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# డీఈఓ కార్యాలయంలో ప్రక్షాళన ఎప్పుడు?

(మొదటిపేజీ తరువాయి)



నాకేంటి? అన్న చందంగా కొంతమంది సిబ్బంది పనితీరు ఉన్నట్లుగా తెలుస్తోంది. నిజాయితీపరులు ఎంతమంది ఉన్నా ఒకరిద్దరు సిబ్బంది పనితీరు వల్ల డీఈఓ కార్యాలయ ప్రతిష్ట మంటగలుస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. డీఈవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నుండి ఏ డి వరకు ఏ పదోన్నతులు వచ్చినా సదరు ఉద్యోగులు ఇక్కడే పాతుకుపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది. కార్యాలయంలో కొంతమంది సిబ్బంది నిజాయితీగా ఉన్నా, మరి కొంతమంది అధికారులకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాది అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు 100% ప్రమోషన్లు ఇవ్వగా, కృష్ణాజిల్లాలో దానికి విరుద్ధంగా వ్యవహరించడంలో గల ఆంతర్యం ఏమిటో? ఎవరికీ అర్థం కావడం లేదు.సాధారణంగా పదోన్నతులకు పోస్టులను చూపించి ఆ ఖాళీలకు తగ్గట్టుగా ఉపాధ్యాయులను ఆ పోస్టుల భర్తీకై పిలుస్తారు. కొంతమంది ఉపాధ్యాయులు దూరాభారం వల్ల పదోన్నతులను వదులుకుంటున్నారు. ఆ స్థానాలను తిరిగి భర్తీ చేసే ప్రక్రియ డిఈఓ కార్యాలయంలో ఇంతవరకు మరల చేపట్టకపోవడం జరగలేదని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం కొంతమంది ఉపాధ్యాయులకు ఇచ్చిన గవర్నమెంట్ బదిలీలను రద్దు చేసింది. ఆ బదిలీల ప్రక్రియ పెద్ద ప్రహసనంగానే మారిందని చెప్పవచ్చు. వేలాది రూపాయలు చేతులు మారాయని బోగట్టా. వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదని ప్రభుత్వ బదిలీల కోసం అభ్యర్థించిన ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.

సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు చెందిన రికగ్నిషన్ ఫైల్స్ జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగి వద్దకు వెళుతుంది. సంబంధిత ఫైల్ అక్కడనుండి సీనియర్ అసిస్టెంట్ కు, అక్కడనుండి సూపరింటెండెంట్ ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్ కు, వారి వద్ద నుండి డీఈఓ కు ఆ ఫైల్ చేరుతుంది.కానీ డీఈవో కార్యాలయంలో దానికి విరుద్ధంగా అసిస్టెంట్ డైరెక్టర్ కి, డైరెక్ట్ గా ఫైల్ చేరి అక్కడనుండి డీఈఓ కి ఆ ఫైల్ చేరడంలో గల చిదంబర రహస్యం ఏమిటి? అని ఉపాధ్యాయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. డీఈఓ కార్యాలయంలో అనధికార డిప్యూటేషన్లు ఎన్ని? ఫారిన్ సర్వీస్ పై ఎవరెవరు కొనసాగుతున్నారు? అనే విషయం కూటమి ప్రభుత్వ దృష్టికి వచ్చిందని తెలుస్తోంది. డీఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయులపై ఏ విధమైన ఆరోపణలు వచ్చినా ముందుగా సంజాయిషీ అడిగేవారని, తర్వాత మెమో ఇచ్చే వారిని, ఉపాధ్యాయులు ఇచ్చిన వివరణ ఆధారంగా తదుపరి సస్పెన్షన్ చేసేవారని ఉపాధ్యాయులు అంటున్నారు.

కానీ దానికి భిన్నంగా ముందుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను డైరెక్ట్ గా సస్పెన్షన్ చేయడం ఏమిటి? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సస్పెన్షన్ ప్రక్రియ అనంతరము ఎంక్వయిరీ వేయడంలో గల ఆంతర్యం ఏమిటో? బోధపడటం లేదని బోధించే ఉపాధ్యాయులు బాధపడుతున్నారు. గత సంవత్సరం 2023 జులైలో మాథ్స్,, ఫిజిక్స్ సైన్స్ బయాలజీ సబ్జెక్టుల ప్రమోషన్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీఈఓ కార్యాలయంలో సిబ్బంది 100% ప్రమోషన్లు ఇవ్వకుండా 70% దాకా మాత్రమే ప్రమోషన్లు ఇచ్చి మిగిలిన, మంచి స్థానాలు ఆఫీస్ సిబ్బంది స్వలాభం కోసం రిజర్వ్ చేసుకున్నారని వినికిడి. ప్రమోషన్స్ పట్ల నిరాసక్తత వ్యక్తపరిచిన వారిని కూడా ప్రమోషన్ కల్పించినట్లుగా జాబితాలో చూపించి ప్రమోషన్ కొరకు ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ వర్గానికి అన్యాయం చేసిన డిఇఓ ఆఫీసు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని ఆశావహులకు, తగిన న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుకుంటున్నాయి. అవకతవకలమైన డిఈఓ కార్యాలయంలో ప్రక్షాళన పర్వం ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని భోగట్టా. కూటమి ప్రభుత్వం నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి డీఈఓ కార్యాలయ ప్రక్షాళన వేగవంతం చేస్తారని ఆశిద్దాం..!

# గ్రామీణ ప్రజల ఆరోగ్య సేవలకు విఘాతం కలిగించొద్దు

**విధులకు హాజరై ప్రభుత్వానికి సహకరించాలి**

**పిహెచ్ సీ డాక్టర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది**

**పీహెచ్సి డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధుల్ని మరోసారి చర్చలకు ఆహ్వానిస్తాం**

**ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్**

**విజయవాడ, సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు వివరించిన సమస్యల్ని ప్రభుత్వం పరిగణన లోకి తీసుకుని తప్పకుండా పరిశీలిస్తుందనీ, త్వరలో మరోసారి వారిని చర్చలకు పిలుస్తామనీ, ఇటువంటి పరిస్తితులలో, వైద్యులు ధర్నాలు వంటి కార్యక్రమాలు తలపెట్టకుండా విధులకు హాజరై గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సేవలకు విఘాతంకలగకుండా ప్రభుత్వానికి సహకరించాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ కోరారు. ఈనెల 13 న ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధుల్ని సమావేశానికి పిలిపించి వారి సమ్యల పై చర్చించామని ఆయన శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అధ్యక్షతన, ఇతరర విభాగాధిపతుల సమక్షంలో ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. పి.జి సీట్ల భర్తీలో ఇన్సర్వీస్ కోటాను కుదిస్తూ ఇచ్చిన జి.ఓ.85 పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. 2020 బ్యాచ్ డాక్టర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, పిహెచ్సీల్లో పని చేస్తున్న డాక్టర్లకు పదోన్నతులు, గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న డాక్టర్లకు అలవెన్సులు మంజూరు వంటి సమస్యల్ని ప్రభుత్వం దుష్టికి తేవటం జరిగింది. జి.ఓ.85 పై జరిగిన చర్చలకు సంబంధించి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు గల కారణాల్ని క్షుణ్నంగా వివరించారు. పీజీ సీట్లలో ఇన్సర్వీస్ కోటాను ప్రవేశ పెట్టిన ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ రంగంలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరతను అధిక మించటానికి అని తెలియజేసారు, భవిషత్తులో అవసరమయ్యే స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పి.జి. కోర్సులలో ఇన్సర్వీస్ కోటాను క్లినికల్ విభాగంలో 30% నుండి 15% కు, నాన్ క్లినికల్ విభాగంలో 50% నుండి 30%కు తగ్గించినట్లుగా అసోసియేషన్ వారికి వివరించారు. దీనికి అసోసియేషన్ వారు స్పందిస్తూ, ఈ నిర్ణయాన్ని మరల లోతుగా పరిశీలించి వారికి న్యాయం చేయవల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై ఒక నిర్ణయం తీసుకుంటామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలియజేశారు. చర్చల సారాంశాన్ని వై ద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు శనివారం సాయంత్రం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నివేదించారు. పిహెచ్సి డాక్టర్ల నిర్దిష్టమైన సూచ నలు, ప్రభుత్వాసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల లభ్యతపై వీరివురూ చర్చించారు.

# ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌గా స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్

## ఇన్‌స్పెక్టర్ మణికంఠ రెడ్డి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగంను రద్దు చేయడమే కాకుండా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖను 2020 మే ముందున్న రూపానికి పునః నిర్మిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పట్టణంలోని తొర్రగుంటపాలెంలో గల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ రద్దు కాబడి దాని స్థానంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గా మార్పు దిద్దుకుందని ఈ సందర్భంగా ఎస్ మణికంఠ రెడ్డి అన్నారు. 2020 మే కి ముందు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏ ఏ విధులు అయితే నిర్వహించారో ఆ విధులను ఇప్పటినుండి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ నిర్వహి స్తుంది. ఇప్పటినుండి జగ్గయ్యపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అక్రమ మద్యం, బెల్ట్ షాపులు, నాటు సారాయి, గంజాయి, ఇతర డ్రగ్స్ తదితర నేరాలను నిర్మూలించుటకు కృషి చేయడమే కాకుండా ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన మద్యం షాపులు, బార్ లు, కల్లు దుకాణాలు,ఇథనాల్, మిథనాల్ యూనిట్లు తదితర ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన 74 విభాగాలకు చెందిన అంశాలలో సక్రమంగా నిర్వహణ జరిగే విధంగా పర్యవేక్షించడం తదితర విధులను నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం జగ్గయ్యపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ యొక్క పరిధిలో జగ్గయ్యపేట, వత్సవాయి మండ లాలు గలవు. ఈ స్టేషన్ 1 ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో 2 ఎస్ఐలు, 3 హెడ్ కానిస్టేబుల్స్, 12 మంది కానిస్టేబుల్స్‌తో పనిచేస్తుందని తెలిపారు. పట్టణంలో తొర్రగుంటపాలెంలో ఇప్పటివరకు పని చేస్తున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ స్థానంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పనిచేస్తుందని జగ్గయ్యపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి



తెలిపారు. పైన తెలిపిన నేరాలకు సంబంధించి ఏ విధమైన సమాచారం ఉన్నను 9440 90 24 61 నెంబర్ కు సమాచారం అందించవలసిందిగా జగ్గయ్య పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు.

# తిరుపతమ్మవారి చరిత్రపై పుస్తకాలు రాయడం సంతోషం




**పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్:** శనివారం ఉదయం ఖమ్మం జిల్లా సుద్దేపల్లికి చెందిన రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతమ్మ అమ్మవారి చరిత్ర, అమ్మవారి కథనం, సన్నాఫ్ శ్రీకృష్ణ , శివోహం అనే నాలుగు ఆధ్యాత్మిక పుస్తకాలను ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరరావు తో కలిసి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రంల్లోని రచయితలు తిరుపతమ్మ అమ్మ వారి చరిత్రపై పుస్తకాలు రాయడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో వివిధ రచయితలు కలిసి అమ్మవారి దివ్య చరిత్ర ,మోదేపల్లి సీనమ్మ అమ్మవారి దివ్య కథనం ,ధూత రామ కోటేశ్వరరావు శివోహం సన్నాఫ్ కృష్ణ పుస్తకాలు రాయడం జరిగిందన్నారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన దూర ప్రాంతాల నుండి 50 మంది పైగా రచయితలు రావడం అమ్మవారికి చెందిన చరిత్రను కవితల రూపంలో రాయడం నలుగురు చదివే విధంగా తేలిక భాషలోరాయడం సంతోషదాయకమని నెట్టెం రఘురాం వక్తలు పేర్కొన్నారు. ముక్కా సత్యనారాయణ మాస్టారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు వ్యవస్థాపకుడు మోటార్ నారాయణరావు. సాధనాల వెంకటస్వామి నాయుడు.బి శ్రీనివాస్ గౌరీపతి శాస్త్రి లు పుస్తక విశ్లేషణ చేశారు. తదుపరి అతిధుల చేతుల మీదుగా రచయితలు అందరికీ నెట్టెం.రఘు రామ్ ఆలయ చైర్మన్. శ్రీనివాసరరావు చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చైర్మన్ గింజపల్లి రమేష్ దూత రామ కోటేశ్వరరావు , వీధి దుర్గారావు, ముక్కా సత్యనారాయణ. మోదేపల్లి శీనమ్మ బిజెపి అధ్యక్షురా లు కల్లూరి. శ్రీ వాణి.తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

## పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజ మార్గ మని భావించి కక్షిదారులు తమ పెండింగ్ కోర్టు కేసుల ను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక అన్నారు. శనివారం ఉదయం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నగరంలోని న్యాయస్థానాల సముదాయ ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కక్షిదారులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన పిదప లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ రాష్ట్రంలో జాతీయ లోక్ అదాలత్ ను వర్చువల్ గా ప్రారంభించారన్నారు. సాధ్యమైనంతవరకు ఎక్కువ కేసులను పరిష్కరించాలని వారు సూచించారన్నారు ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఏలూరు జిల్లాలు ఉన్నాయని మొత్తం 41 బెంచీల పరిధిలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 11 వేల కేసులను గుర్తించామని, అందులో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 6 బెంచీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో 2 జిల్లా న్యాయమూర్తుల బెంచ్ లు, ఒకటి సీనియర్ డివిజన్ బెంచి, 3 జూనియర్ డివిజన్ బెంచ్ లు ఏర్పాటు చేశామన్నారు. కక్షిదారులు







ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. అయితే ఉమ్మడి జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా విజయవాడ లో చాలా ప్రదేశాలు అతలాకుతలమై ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో జిల్లాలో ఆ ప్రభావం పడి పోలీసులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది వరద బాధితుల సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లా అగ్రస్థానంలో ఉందని అయితే ఈసారి వీలైనంత వరకు ఎక్కువ కేసులు పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు తమకు తెలిసిన వారికి కూడా ఈ విషయం తెలియజేసి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా తమ వంతు సహకారం అందించాల న్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ అధికారులు వాస్తవంగా ఇరు పార్టీలు చట్టానికి లోబడి రాజీ అయ్యారా లేదా గమనించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య మాట్లాడుతూ లోక్ అదాలత్ వలన కక్షిదారులకు చాలా మంచి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లోక్ అదాలత్ లో కేసు పరిష్కారం అయితే వాటికి అప్పీలు ఉండదన్నారు. కోర్టు సీల్ వేసి అవార్డు ఇస్తామని వివరించారు. సుప్రీంకోర్టుకు పోయినా ఏమీ కాదని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ వలన ఒకేసారి కేసు త్వరితగతిన సులభంగా పరిష్కారం కావడంతోపాటు సమయం, ఖర్చు కూడా తగ్గుతాయన్నారు. ఇరు పార్టీల మధ్య ఒక సుహృద్భావ వాతావరణం నెలకుంటుందన్నారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్ చినబాబు, సుజాత, తదితర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్, కక్షిదారులు, ప్రజలు న్యాయవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్ ద్వారా 579 కేసులు పరిష్కారం

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్: న్యాయస్థానాలలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి, ప్రజలకు వేగవంతమైన, సమానమైన న్యాయాన్ని అందించడం లక్ష్యంగా, న్యాయస్థానాలలో ఉన్న కేసుల పరిష్కారానికి రాజ మార్గంగా లోక్ అదాలత్ లు పనిచేస్తున్నాయి. శనివారం విజయవాడ న్యాయ స్థానాల ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాష్ట్ర హైకోర్ట్, కృష్ణా జిల్లాపోర్ట్ ఫోలియో న్యాయమూర్తి జస్టిస్ జి. నరేందర్ పర్యవేక్షించారు. ఈ నేషనల్ లోక్ అదాలత్ లో ఎన్.టి.ఆర్. జిల్లా పరిధి లోని వివిధ పోలీస్ స్టేషన్ నుండి కోర్టులోపెండింగ్ ఉన్నటువంటి 579 క్రిమినల్ కేసులను ఇరు పార్టీలు అంగీకారం ద్వారా పరిష్కరించారు. దీనిలో భాగంగా లోక్ అదాలత్ లో 498(ఎ) కేసులో రాజీ అయిన ఓ భార్య, భర్తల కలిసి కాపురం ఉంటామని చెప్పిన భార్య, భర్తలను న్యాయ మూర్తి జస్టిస్ జి.నరేందర్ అభినదించారు. రాజీ పత్రాన్ని హై కోర్ట్ న్యాయమూర్తి చేతుల మీదుగా భార్య భర్తలు అందుకున్నారు. ఈ నేషనల్ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులో పరిష్కారానికి కృషి చేసినటు వంటి సి.ఎం.ఎస్ , లా & ఆర్డర్ పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ యస్.వి రాజశేఖర బాబు ఐ.పి.యస్., గారు ప్రత్యేకంగా అభినందించారు.

అంతేకాకుండా రానున్న రోజులలో వచ్చేటువంటి లోక్ అదాలత్ లో మరింత చురుకుగా పాల్గొని వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్ట్, కృష్ణా జిల్లాపోర్ట్ ఫోలియో న్యాయమూర్తి జస్టిస్ జి. నరేందర్, రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ లక్ష్మణరావు, రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ మెంబర్ సెక్రటరీ భవిత, విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ (ఎంఎస్) కోర్ట్ న్యాయమూర్తి సత్యానంద్, బెజవాడ వార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఇంచార్జ్



సి.మ్.యస్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, సి.మ్ .యస్ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన పరిహారం అందించేందుకు కృషి







**శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా**

**లంక గ్రామాల్లోని ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు**

పామర్రు సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో వరదల కారణంగా ముంపుకు గురైన లంక గ్రామాల్లో బాధితులకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. లంక గ్రామాల్లో ముంపుకు గురైన సుమారు 2000 కుటుంబాలకు ఆయన స్వయంగా ఈ వస్తువులను సమకూర్చి పంపిణీ చేశారు. దీనిలో భాగంగా శనివారం చాగంటిపాడు పంచాయతీ పరిధిలోని పిల్లి వానిలంక గ్రామంలో 71 కుటుంబాలకు, పాములలంక పంచాయతీ పరిధిలో 472 మంది బాధితులకు, తుమ్మల పచ్చలంక గ్రామంలో 57 కుటుంబాలకు, దేవరపల్లి పంచాయతీ పరిధిలోని పొట్టిదిబ్బలలంకలో 112 బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణా నదిలో పడవపై ప్రయాణించి, అనంతరం ట్రాక్టర్ పై లంక గ్రామాల్లోనికి వెళ్లి బాధితులను పరామర్శించి నిత్యావసరాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ముంపుకు గురైన లంక గ్రామాల ప్రజలకు మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు .వరి పంటకు సంబంధించి ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారని, అలాగే ఇతర వాణిజ్య పంట లకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. బాధిత రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిల్లివానిలంకలో పశువులకు మేతలేదని ఫీవర్ ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండలంలోని నాయకులతో మాట్లాడి రెండు ట్రాక్టర్లు వరిగడ్డిని రేపటిలోగా పిల్లి వానిలంకలో రైతులకు అందించాలని కోరారు. అలాగే పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పశు గ్రాసం లబ్ధిదారులకు అందుతుందా లేదా అని తెలుసుకుని ఇంకా అవసరం ఉన్నవారికివెంటనే సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇవ్వటంలో ఈ పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, కార్యదర్శి లుక్కా రేణుక రావు, నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి , నెక్కలపు మురళి,వంశీ రెడ్డి , ఉదయ్ ,పాముల శ్రీనివాసరావు, పాముల ప్రకాశరావు, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరు పల్లి గణేష్ కుమార్ లంకే రామారావు, దేవరపల్లి అనిల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఐ.టి.బి.పి.ఎఫ్ తెలుగు జవాన్‌లు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎక్కడో ఇండియా-చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తూ దేశ సేవలో ఉన్న జవాన్ లు వరద బాధితుల గురించి తెలుసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చారు... ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో పట్టణంలో ఆ వరదలో అనేక ఇల్లులు నీట మునిగి చాలా నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఐ.టి.బి.పి.ఎఫ్ (ఇండో-టిబిటేన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్‌లు చలించిపోయి వరద బాధితులకు సాయపడాలని సమాజం పట్ల తమకు ఉన్న సేవా భావాన్ని తెలియజేసేలా తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం రూ.30,000లు విరాళాలు సేకరించి బాధిత కుటుంబాలకు ఐ.టి.బి.పి.ఎఫ్ ఏ.ఎస్.ఐ.హలవత్ నాగేశ్వరావు (కూసుమంచి, ఖమ్మం జిల్లా) ద్వారా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబుకి వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం గొప్ప మనసుతో సమాజానికి తమ వంతు వీలైనంత సహాయం చేయడానికి ముందుకు వచ్చి విరాళం ఇచ్చిన ఐ.టి.బి.పి.ఎఫ్ (ఇండో-టిబిటేన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్లను పోలీస్ కమిషనర్ ఐ.టి.బి.పి.ఎఫ్ ఏ.ఎస్.ఐ.హలవత్ నాగేశ్వరావు ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ విధంగా సమాజానికి మన వంతు వీలైనంత సహాయం అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, సహాయం చేయడానికి గొప్ప మనసు ఉంటే సరిపోతుందని అనడానికి మన ఐ.టి.బి.పి.ఎఫ్ తెలుగు జవాన్లు ఒక ఉదాహరణ అని అన్నారు. అంతే కాకుండా దీని గురించి తెలుసుకున్న పలువురు వీరిని అభినందించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో శరవేగంగా పారిశుధ్య నిర్వహణ







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో శరవేగంగా పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని ఇప్పటివరకు 16,000 మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలు తీశారని, వరద ప్రభావిత ప్రాంతాల్లో 149 సచివాలయంలో, అని సచివాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ శరవేగంగా జరుగుతుందని, అధికారులు, పారిశుధ్య కార్మికులు యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య నిర్వహణ చేస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లు పరిశుభ్రపరచడం, సైడ్ కాలువల్లో పూడికలు తీయటం, వరదల వల్ల పేరుకు పోయిన వ్యర్థాలను జెసిబి లతో తీయటం, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు తరచుగా పారిశుధ్య కార్మికుల ద్వారా డ్రోన్ల ద్వారా ఎంఎల్ఏ ఆయిల్స్ ప్లే చేయటం, బయో ఎంజైమ్ స్ప్రే చేయడం చేస్తున్నారని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ నుండి వరద ప్రభావిత ప్రాంతాల్లో త్రాగుటకు నీరును సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజలు ఆరోగ్య దృష్ట్యా కాచిన నీరుని తాగాలని, కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

## హైకోర్టు జస్టిస్ నరేందర్‌కి ఘన స్వాగతం







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పరిపాలన న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ జస్టిస్ నరేందర్ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని న్యాయస్థానాల సముదాయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ తీరు తెన్నులను పరిశీలించారు. తొలుత జస్టిస్ నరేందర్ శనివారం నగరం లోని న్యాయస్థానాల ప్రాంగణానికి రాగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధరరావు హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మొదటి ఏ డి జె న్యాయస్థానంలో ఉడుముల ప్రసాద్,భారతీయ యాక్సా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ మధ్య రాజీ కుదిర్చి పాస్ చేసిన ప్రమాద బీమా 21.50 లక్షల రూపాయల అవార్డును హైకోర్టు న్యాయమూర్తి కక్షిదారునికి అందజేశారు. అలాగే 9వ ఏ డి జె న్యాయస్థానంలో 411 ఐపిసి సెక్షన్ కింద దాఖలైన క్రిమినల్ కేసుకు సంబంధించి ఇరు పార్టీలను రాజీ కుదిర్చి ఇకపై సయోధ్యగా మెలగాలని పాస్ చేసిన అవార్డును హైకోర్టు న్యాయమూర్తి వారికి అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తి వెంట రిజిస్ట్రార్ జనరల్ వై లక్ష్మణరావు, సభ్య కార్యదర్శి ఎం భవిత, ఉప కార్యదర్శి హెచ్ అమర రంగేశ్వరరావు, న్యాయమూర్తులు కేవీ రామకృష్ణయ్య, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



### వరద బాధితుల సహాయానికై 50వేల విరాళం అందించిన డ్వాక్రా మహిళలు

**పామర్రు సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు పమిడి ముక్కల మండలంలోని డ్వాక్రా మహిళలు రూ.50వేల డిడిని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు అందజేశారు. మండల పరిధిలోని గోపువానిపాలెం గ్రామంలో గల వెంకటేశ్వర గ్రామైక్య సంఘం తరఫున సంఘం లోని 14 గ్రూపుల సభ్యులు ఈ విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు యార్లగడ్డ పుష్పలత, డొక్కు రాధిక, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మైనేని ఇందిర లతోపాటు 14 గ్రూపుల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

### వరద బాధితులకు మేడూరు గ్రామస్తుల విరాళం



**పామర్రు సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** వరద బాధితులను ఆదుకునేందుకు పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన దాతలు 1,35, 718 రూపాయలను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు శనివారం అందజేశారు. మేడూరు గ్రామానికి చెందిన యలమంచిలి భ్రమరాంబ యాభై వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. అలాగే ఆ గ్రామస్తులు విరాళాలుగా సేకరించిన 85,718 రూపాయలను కుమార్ రాజాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుళ్ళపల్లి సురేష్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకర వెంకటేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

### పశువైద్య శాఖ అధికారులకు వినతి పత్రం అందజేత



**నందిగామ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనంతరం వచ్చిన వరదలకు నందిగామ పట్టణం పరిధిలోని పశు పోషకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ పశు వైద్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ పరిధిలోని 20 వార్డులకు చెందిన పశు పోషకాలు తమ పరిస్థితిని నందిగామ పశు వైద్యాధికారులకు వినతి పత్రం రూపంలో అందజేసిన పట్టించుకున్న పాపాన పోలేదని పశుపోషకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేయాలని నిర్ణయించిన నందిగామకు చెందిన పశు వైద్యాధికారులు నష్టపోయిన పశు పోషకులను ఇంత వరకు గుర్తించి నమోదు చేయలేదని తెలుస్తుంది. అకాల భారీ వర్షాలకు అనంతరం వచ్చిన వరదలకు ఎండు గడ్డి, పచ్చిమేత లేక పాలు దిగుబడి తగ్గిపోయిందని, తాము తీవ్రంగా నష్టపోయిన పట్టించుకోని నందిగామ పశు వైద్య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999